

# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

15 to 21 మే 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 15 | పేజీలు : 8


## ప్రజారోగ్యంపై ఏయూ ముద్ర

- ఉన్నత చదువులతో పాటు వ్యాధుల నివారణకు కృషి
- మన్యంలో సికిల్ సెల్ ఎనీమియా నివారణకు బాటలు
- ఏయూ హ్యూమన్ జెనటిక్స్ విభాగానికి రూ.కోటి ఐసీఎంఆర్ ప్రాజెక్టు



**ఏయూ న్యూస్, మే :** దశా బ్దాలుగా ఉన్నత విద్యాప్రమాణాలకు బాటలు వేస్తున్న ఆంధ్రా విశ్వవిద్యాలయం ప్రజారోగ్యం విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుంది. వ్యాదుల నివారణకు సంబంధించి పదుల సంఖ్యలో కేంద్ర, రాష్ట్ర సంస్థలకు చెందిన పోజెక్టులను నిర్వహింస్తోంది. ప్రస్తుతం ఏయూ హ్యూమన్ జెనటిక్స్ విభాగంలో హెమోగ్లోబిన్ డిజార్డర్ పై నిర్వహిస్తున్న ప్రోజెక్టు ఇందులో ఒకటి. ఈ ప్రోజెక్టు ద్వారా మన్యంలో సికిల్ సెల్ ఎనీమియా

తరువాయి 6వ పేజీలో

## ఏయూతో టాలెంట్ ఎడ్జ్ ఎంఓయూ

- ఆన్‌లైన్ కోర్సుల నిర్వహణకు సహకారం
- రెక్టార్ ఆచార్య కె.సమత

**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయంతో టాలెండ్ ఎడ్జ్ ఎడ్యుకేషన్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఏయూలో విభిన్న ఆన్‌లైన్ కోర్సుల నిర్వహణకు ఉపయుక్తంగా ఈ ఎంఓయూ చేసుకోవడం జరిగింది. ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈసందర్భంగా రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ ఆన్‌లైన్ విద్యకు ప్రాధాన్యత ప్రాచుర్యం పెరుగుతున్న నేపద్యంలో మరింత ఎక్కవ మందికి విద్యను చేరువ చేయడానికి ఇది ఉపయుక్తంగానిలుస్తుందన్నారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రస్తుతం బిఏ, ఎంఏ కోర్సులను అందిస్తున్నాయని భవిష్యత్తులో అత్యంత ఆదరణకలిగిన



మరిన్ని కోర్సులను ఆన్‌లైన్ విధానంలో ప్రారంభిస్తామన్నారు. దీనికి అవసరమైన సాంకేతిక సహకారాన్ని టాలెంట్ ఎడ్జ్ సంస్థ ఉద్యోగస్తులకు

తరువాయి 6వ పేజీలో

## 31 వరకు డిగ్రీ కళాశాలలకు సెలవులు

### జూన్ 1 నుంచి ఆన్‌లైన్, జూన్ 16 నుంచి ఆఫ్‌లైన్ తరగతులు : వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలకు ఈ నెల 31వ తేదీ వరకు సెలవులు ప్రకటించారు. మే16న ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అద్యక్షత నిర్వహించిన సమావేశంలో సెలవుల పై నిర్ణయం తీసుకున్నారు. జూన్ 1నుంచి 15 వరకు ఆన్‌లైన్ విధానంలో తరగతులను నిర్వహించా లని సూచించారు. జూన్ 16 నుంచి 30వ తేదీ వరకు ఆఫ్‌లైన్(ప్రత్యక్ష బోధన) తరగతులు జరపాలన్నారు. ఈ నిర్ణయాలు తక్షణం అమలు చేస్తు న్నట్లు తెలిపారు. పరీక్షల విభాగం అధికారులతో పరీక్షల మూల్యాంకనం విషయంపై చర్చించారు. నెలాఖరు నాటికి ఫలితాలను సిద్ధం చేయాల న్నారు. విశ్వవిద్యాలయంలో సైతం బ్లెండెడ్ విధానంలో బోధన జరుపుతు న్నామన్నారు. ఆన లైన్ విధానంలో కొద్దిరోజులు బోధన జరిపే విధంగా ఏయూ ఇంజనీరింగ్,

తరువాయి 6వ పేజీలో

## ఏయూను సందర్శించిన నావికాదళ వైద్య అధికారులు

### విద్యా సంబంధ కార్యక్రమాల నిర్వహణపై చర్చ



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని నావికాళానికి చెందిన వైద్య అధికారుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో నేవల్ డెంటల్ హాస్పిటల్ ఆఫీసర్ ఇంచార్జ్, డెంటల్ కాస్మోటిక్ సర్జన్ డాక్టర్ పి.సోని

తరువాయి 6వ పేజీలో

## సాంస్కృతిక వారధులుగా యువత నిలవాలి

- జాతీయ సమైక్యత శిబిరానికి ఏయూ విద్యార్థులు
- 20 నుంచి పంజాబ్‌లో ప్రత్యేక శిబిరంలో భాగస్వామ్యం
- వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం విద్యార్థులు ఈ నెల 20వ తేదీ నుంచి పంజాబ్‌లోని చిత్కార విశ్వవిద్యాలయంలో నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొంటున్నారు. ఏయూకు చెందిన 11 మంది విద్యార్థులు దీనిలో భాగస్వాములవుతున్నారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైన విద్యార్థులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మే 17న తన కార్యాలయంలో

తరువాయి 6వ పేజీలో



# తీరంలో ప్రమాదాల నివారణకు చర్యలు





తీరంలో ఒక సీసీ కెమెరా ను అమర్చి సముద్రంలో అలల తాకిడిన తెలుసుకొనేందుకు ఒక యంత్రాన్ని విడిచిపెట్టారు. దీని ఆధారంగా ఏయూలో మెటరాలజీ డిపార్ట్‌మెంట్‌లో అలల తాకిడి, దాని వల్ల తలెత్తే ప్రమాదాలకు గల కారణాలను గుర్తించనున్నారు. దేశంలో ప్రమాదకర బీచ్‌లలో విశాఖపట్నంనకు చెందిన యారాడ, రుషికొండ, ఆర్‌కె బీచ్‌లను గుర్తించారు. ఇక్కడ ఎక్కువ ప్రమాదాలు జరగడానికి గల కారణాలను అన్వేషించి అందుకు తగు జాగ్రత్తలు తీసుకోనున్నారు. దీనికి రిఫ్(ఆర్.ఐ.పి) అన్న పేరు పెట్టారు.



ఏయూ న్యూస్, మే : ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని మెటరాజలీ డిపార్ట్‌మెంట్ స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ఎస్.ఎ.సి) ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్(ఇస్రో) సంయుక్తగా సముద్ర ప్రమాదాలకు గల కారణాలను అన్వేషిస్తూ పరిశోధనలు ప్రారంభించాయి. అందులో భాగంగా రుషికొండ

# ఏయూతో గెయిట్ లాబ్స్ ఎంఓయూ

- సంయుక్త పరిశోధనలు జరిపే దిశగా అడుగులు
- భవిష్యత్తులో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన
- ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి




**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయంతో గ్రీన్ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ టెక్నాలజీ(జిఏఐటి) లాబ్స్ ఇండియా సంస్థ అవగామన ఒప్పందం చేసుకుంది. గురువారం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, గెయిట్ లాబ్స్ సిఈఓ డాక్టర్ శ్రీనివాస్ కిషన్ అనపు సంతకాలు చేశారు. ఏయూ జియో ఇంజనీరింగ్ విభాగంతో సంయుక్తంగా శాస్త్రీయ పరిశోధనలు, ప్రాజెక్టులను నిర్వహించే దిశగా ఈ ఎంఓయూ చేసుకున్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. తద్వారా కీలకమైన శాస్త్రీయ అంశాలలో లోతైన పరిశోధనలు జరపడం సాధ్యపడుతుందన్నారు. ఏయూ పూర్వవిద్యార్థులు విశ్వవిద్యాలయానికి మరింత విలువను జోడించే దిశగా పనిచేయడానికి ముందుకు రావడం హర్షదాయకమన్నారు. గెయిట్ సిఈఓ డాక్టర్ శ్రీనివాస్ కిషన్ అనపు మాట్లాడుతూ జియోఇన్ఫర్మేటిక్స్, రిమోట్ సెన్సింగ్ రంగాలలో కలిసి పనిచేస్తామన్నారు. విద్యార్థులను భాగస్వాములను చేస్తూ ప్రత్యక్ష జ్ఞానాన్ని అందించే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఏయూ పూర్వవిద్యార్థిగా విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం చేసుకుని పనిచేయడం తనకు ఆనందాన్ని ఇచ్చిందన్నారు. త్వరలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను నెలకొల్పే దిశగా కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, జియో ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వజీర్ మహ్మద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాల జర్నల్ ఆవిష్కరణ



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ కామర్స్ కళాశాల ఆధ్వర్యంలో సంగీత విభాగం సౌజన్యంతో ప్రచురించిన జర్నల్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మే 10న తన కార్యాలయంలో ఆవిష్కరించారు. సంగీత విభాగంలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సులో భాగంగా సమర్పించిన పరిశోధన పత్రాల సంపుటిగా ఈ ప్రత్యేక జర్నల్‌ను తీసుకు వచ్చారు. ప్రత్యేక జర్నల్ ముద్రించడం పట్ల ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, సగీత విభాగాధిపతి ఆచార్య ఎ. అనూరాధ, బిఓఎస్ ఛైర్మన్ ఆచార్య సరస్వతి విద్యార్థి, సంగీత, నృత్య విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




ANDHRA UNIVERSITY ALUMNI AAA ASSOCIATION

## ఏయూలో చదవడం గౌరవప్రదం



ప్రొఫెసర్ వి.ఎస్ రాజు

**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రాయూనివర్సిటీలో చదవడం ఎంతో గౌవరవాన్ని తెచ్చిపెడుతుందని ప్రొఫెసర్ వి.ఎస్ రాజు పేర్కొన్నారు. ఏయూలో చదివిన వారికి తగిన ప్రాతినిధ్యం ఉంటుందని, అందువలనే తాను ఉన్నత స్థాయికి ఎదిగానని పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా వేంపాడులో జన్మినంచిన ప్రొఫెసర్ విఎస్ రాజు ఆంధ్రా యూనివర్సిటీలో1965 బ్యాచ్‌లో ఆంధ్రా యూనివర్సిటీలో సివిల్ ఇంజినీరింగ్ చదివారు. ఆతరువాత ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మాస్టర్స్ చేశారు. అదే విధంగా జెర్మనీలోని కర్లస్రుహి యూనివర్సిటీలో చదివారు. అలెగ్జాండర్ హంబోల్ట్ ఫౌండేషన్‌లో సీనియర్ ఫెల్లో షిప్ సాధించారు. 1995-2000 వరకూ న్యూ ఢిల్లీ ఐఐటీలో డైరెక్టర్‌గా వీఎస్ రాజు పనిచేశారు. ఇదే సమయంలో ఐఐటీలో పలు కీలక బాధ్యతలు చేపట్టారు. అదే విధంగా ఐఐటీ మద్రాస్‌లో ప్రొపెసర్‌గానూ, హెడ్ అండ్ డీన్‌గాను పనిచేశారు. అదే విధంగా నావెల్ రీసెర్చ్ బోర్డు ఛైర్మన్‌గాను, రీసెర్చ్ కౌన్సిల్ సీఆర్‌ఆర్ఐ మెంబర్ గాను, పలు బోర్డ్స్, కమిటీలలో మెంబర్‌గా పనిచేశారు. దేశంలో టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను ఉన్నతస్థాయికి తీసుకెళ్లడంలో కీలకంగా పనిచేశారు. ఇండియన్ నేషనల్ అకాడమీ ఇంజినీరింగ్ విభాగంలో హనరరీ సెక్రటరీగా పనిచేశారు. ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ గవర్నమెంట్ వి.ఎస్ రాజును కమాండర్ క్రాస్ అనే అత్యున్నత అవార్డును అందజేసింది. ఈయన భారతి ఎయిర్‌టెల్, నాగార్జున కనస్ట్రక్షన్స్, సత్యం కంప్యూటర్స్ వంటి సంస్థల్లో ఆయన సేవలందించారు. ఈయన భారత దేశంలోనూ, అబ్రాడ్‌లోనూ పవర్ స్టేషన్, ఫెర్టిలైజర్, పెట్రోకెమికల్స్, పోర్ట్ స్ట్రక్చర్స్, డ్యామ్స్, బిల్డింగ్స్ వంటి సుమారు 650 ప్రాజెక్ట్స్‌లో ఏక్టివ్ కన్సల్టెంట్‌గా పనిచేశారు. కొత్త కొత్త విద్యా సంస్థలు ఏర్పాటులో ఫౌండేషన్ కన్సల్టెంట్‌గా సేవలందిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం వాటర్ రిసోర్స్ మినిస్ట్రీ నుంచి ఈయనను పోలవరం ప్రాజెక్టు స్టడీ కమిటీ ఎడ్వైజర్‌గా నియమించింది.

### సేవా కార్యక్రమాలు

2003-2007 వరకూ బైర్రాజు ఫౌండేషన్‌లో లీడ్ పార్టనర్‌గా పని చేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్‌లోని 5 జిల్లాలో 155 గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేశారు. ఆయా ప్రాంతాల్లో 55 రక్షిత మంచినీటి పథకాలు ఏర్పాటు చేశారు. 200 గ్రామాల్లో 10వేలకు పైగా నిరుద్యోగులను ఎంపిక చేసి వారికి నైపుణ్య శిక్షణ ఇచ్చారు.

ప్రొఫెసర్ వి.ఎస్. రాజు బంగారమ్మ ఫౌండేషన్‌కు వ్యవస్థాపక ఛైర్మన్‌గా పనిచేశారు. పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ హాస్టల్ నిర్మాణానికి రూ.7.5లక్షలు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారు. అడ్వాన్స్‌గా రూ.2.5లక్షలు ఇచ్చారు. ఆయన పేరుమీద ఒక రూము ఏర్పాటు చేస్తున్నారు. అదే విధంగా ఏయూ విద్యార్థులకు తన వంతు సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు.

# ఏయూలో నిరంతరాయంగా తరగతుల నిర్వహణ

- ఆఫ్‌లైన్‌లో తరగతుల నిర్వహణకు సుముఖత
- విద్యార్థుల సక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ నిర్ణయం
- ఆమోదం తెలిపిన ఉన్నతాధికారులు




**ఏయూ న్యూస్, మే** : ఆంధ్రవిశ్వ విద్యాలయంలో విద్యార్థుల సంక్షే మానికి ప్రాధాన్యత ఇస్తూ నిర్ణయాలను అమలు చేస్తున్నారు. విద్యాసంవత్సరం నష్టపోకుండా సకాలంలో తరగతులు, పరీక్షలు నిర్వహించే దిశగా అధికారులు పనిచేస్తున్నారు. దీనిలో భాగంగా వేసవి సెలవులను తీసుకోకుండా విద్యార్థుల కు బోధన తరగతులు నిర్వహించాలని ఆచార్యు లు నిర్ణ యించారు. ఈ మేరకు ప్రిన్సిపాల్స్ నేతృత్వంలో జరిగిన విభాగాధిపతుల సమావే శంలో నిర్ణయం తీసుకు న్నారు. ఇదే విషయాన్ని ప్రిన్సిపాల్స్ సైతం ఏయూ ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకువెళ్లారు. విద్యార్థు లు ఆఫ్‌లైన్ తరగతులకు హాజరు కావడానికి ఆసక్తి వ్యక్తం చేశారని, దీనిని దృష్టిలో ఉంచుకుని బోధన మరింత పటిష్టం గా, ఆసక్తి దాయకంగా ఉండే విధంగా ఆఫ్‌లైన్ తరగతులను నిర్వహించాలని ప్రిన్సి పాల్స్ నిర్ణయం తీసుకున్నారు. ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు తమ నిర్ణయాన్ని ఏయూ ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకువెళ్లారు. పీజీ విద్యార్థులకు విద్యా సంవత్సరం ఆలస్యంగా ప్రారం భం కావడంతో ప్రస్తుతం మెదటి సెమిస్టర్ జరుగుతూ పరీక్షలు నెలాఖ రులో ప్రారంభమై జూన్ మెదటి వారంలో ముగియను న్నాయి. వెంటనే రెండో సెమిస్టర్ తరగతులను ప్రారం భించాలని నిర్ణ యించారు. వచ్చే సంవత్సరం మే మెదటి వారానికి విద్యార్థులకు విద్యా సంవత్సరం పూర్తి చేసే విధంగా సెలవులు తీసుకోకుండా బోధనకు ఆచార్యులు సిద్దం కావడం పట్ల వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల సంక్షేమం కోసం సమిష్టిగా ఏకాభిప్రా యంతో పనిచేయడం హర్షదాయ కమన్నారు. విద్యార్థుల సంక్షేమం ప్రధానంగా పనిచేస్తున్న ఆచార్యులను, విభాగాదిపతులను వీసీ అభినందించారు.

# ఏయూలో మోడల్ కెరియర్ సెంటర్

**రూ 50 లక్షలు నిధులు మంజూరు చేసి కేంద్ర ప్రభుత్వం**
**ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**



**ఏయూ న్యూస్, మే** : ఆంధ్రవిశ్వవిద్యాలయంలోమోడల్ కెరియర్ సెంటర్ ఏర్పాటు చేయడానికి రూ 50 లక్షల నిధులను కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ అందించింది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏయూకు చేరాయి. ఈ సంద˘ర్భంగా ఏయూ ఎంప్లాయిమెంట్ ఇన్ఫ ర్మేషన్ గైడెన్స్ కేంద్రం చీఫ్ ఆచార్య వై.అబ్బులును ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభినందిం చారు. సంబంధిత ఉత్తర్వులను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణ మోహన్ నుంచి అబ్బులు స్వీకరించా రు. ఈ నిధులతో మోడల్ కెరియర్ సెంటర్‌లో నూతనంగా అవసరమైన సివిల్ వర్క్స్, ఐటి మౌళికసదు పాయాలు, ఫర్నిచర్, ఉపాధి కల్పించే శిక్షణ కార్యక్రమాలు, జాబ్ మేళాలు వంటివి నిర్వహిస్తారు.

# దిశ యాప్‌తో మహిళలకు భద్రత



**ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి. శోభశ్రీ**
**విద్యార్థులకు, పరిశోధకులకు దిశ యాప్‌పై అవగాహన**

**ఏయూ న్యూస్, మే** : దిశ యాప్ వలన మహిళలకు మరింత భద్రత గా ఉంటుందని ఏయూ ఇసి మెంబర్, ఐఎఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి. శోభశ్రీ అన్నారు. మే 18న దిశ యాప్ ఐఎఎస్ఇ విద్యార్థులు, పరిశోధకులు డౌన్ లోడ్ చేసుకుని విద్యార్థులకు అవ గాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి దిశ యాప్‌ను ప్రవేశ పెట్టి నేరాలు ను నిరోదించే విధంగా ప్రత్యేక యాప్ ను ప్రవేశపెట్టి పోలీస్ యంత్రాం గాన్ని అప్రమత్తం చేసారన్నారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం లో విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి ఎంపిఇడి విద్యార్థులు దిశ యాప్ డౌన్‌లోడ్ చేసి వర్సిటిలో విద్యార్థు లకు అవగాహన కల్పించారు. ఆనంతరం మాట్లాడుతూ దిశ యాప్ దేశంలోనే అత్యుతమ మైందిగా పేర్కొన్నారు. ఈ యాప్ ను చాలా మంది మహిళలు ఉప యోగిస్తున్నారన్నారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ డి.నాగరాజ కుమారి, డాక్టర్ ఎన్. సోనీ హలీల, డాక్టర్ విద్యావతి, డాక్టర్ ఎం. పుష్పరాజ్యం, డాక్టర్ ప్రసన్న కుమారి మూడో పట్టణ పోలీస్ అధికార్లుతో పరిశోధకులు, ఆచార్యులు, పాల్గొన్నారు.

ఏయూ మహిళా కళాశాలలో

ఏయూ మహిళా విదేశీ వసతి గృహంలో విద్యార్థులకు దిశ యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే దిశ యాప్ డౌన్, ఇనస్టలేషన్, ఎలా ఉపయోగించాలి అనే విషయాలను చీఫ్ వార్డెన్ డాక్టర్ ఎస్. పాల్ డగ్లస్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విదేశీ విద్యార్థులు దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని యాప్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళల రక్షణ పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కొనియాడుతూ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఏయూ మహిళా ఆర్ట్స్ కళాశాలలో కూడా దిశ యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ మేరకు అధిక సంఖ్యలో విధ్యార్థిణులు దిశ యాప్ డౌన్‌లోడు చేసుకున్నారని ఏయూ మహిళా వసతి గృహం చీఫ్ వార్డెన్ డాక్టర్ ఎ.పల్లవి తెలిపారు.













దిశ యాప్‌లో 100, 112, అత్యవసర నెంబర్లతో పాటు, పోలీసు స్టేషన్లు, ఆసుపత్రి , మెటర్నటీ సెంటర్లు, బ్లడ్ బ్యాంకు, ట్రామా కేర్, సెంటర్లు, మెడికల్ షాపుల వివరాలు అందుబాటులో ఉంటాయి. దిశ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే ఒకే సమయంలో పోలీసులు సలహాలు, సూచనలతో పాటు భద్రత కల్పిస్తారు. ఈ యాప్ మహిళలకు ఎంతో ప్రయోజనంగా ఉంది. ఏయూలో ఒకే సారి వేలాది మంది దిశయాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం దానికి సలహాలు సూచనలు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, పోలీసు అధికారుల, విభాగం హెడ్‌లు యాప్ డౌన్‌లోడ్ చేసుకొనేందుకు సహకారం అందించారు.

–సీహెచ్ శ్రావణి, ఏయూ పీజీ విద్యార్థి



మహిళల భద్రతకు దిశయాప్ ఏర్పాటు చేసినప్పటికీ పురుషులకు దిశ యాప్ ఎంతో ప్రయోజన కారిగా ఉంటుందన్నారు. ఎవరైనా ప్రమాదాలకు గురైనప్పుడు, ఎక్కడైనా గోడవలు జరిగినప్పుడు, ఎవరైనా మనపై దాడి చేసే ప్రయత్నం చేసినప్పుడు ఈ యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుంది. ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతూ ఈ దిశ యాప్‌ను ఏర్పాటు చేయడంపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు. ఆపదలో ఉన్న మహిళలు దిశ యాప్ ఎలా పనిచేస్తుందో తెలియ జెప్పుతూ యాప్ డౌన్‌లోడ్‌కు, ఇనస్టలేషన్‌కు పోలీసుల అధికారులు సహకరించారు.

వరుణ్ గాంధి, ఏయూ పరిశోధకుడు



మహిళల రక్షణకు దిశయాప్ దిశ యాప్ ఎంతో కీలకమైంది. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక దాడులు, అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2019లో దిశ చట్టాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం. ఎక్కడైనా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, తగువులు, ప్రమాదాలు, వేధింపులకు లోనైనప్పుడు దిశయాప్ ద్వారా సమాచారం పంపిస్తే మనకు రక్షణ లభిస్తుంది. మహిళలు, పురుషులు ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకొనే విధంగా మరింత అవగాహన పెంచాల్సి ఉంది. ఇప్పటికే వర్సిటీ అధికారులు ఈ యాప్ గురించి అవగాహన కల్పించినందుకు వారికి ధన్యవాదములు

వి. అనూరాధ, ఏయూ పరిశోధకురాలు



మహిళలు, బాలికలపై దురాగతాలు జరిగితే వారి మర్యాదుకు బంగం కలిగించేలా వ్యవహరిస్తే కేసు అతి తక్కువ సమయంలో విచారణ చేసి, శిక్ష పడేలా కొత్త చట్టాన్ని రూపొందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం. ఆంధ్ర ప్రదేశ్ దిశ చట్టం 2019లో ఆపదలో ఉన్న వారిని ఆదుకొనేందుకు దిశ యాప్ రూపకల్పన చేశారు. ప్రభుత్వం దిశ పోలీసు స్టేషన్‌లు కూడా ఏర్పాటు చేయడం అభినందనీయం. ఇది మహిళలకే కాకుండా పురుషులకు కూడా ఉపయోగపడుతుంది. ప్రమాదాలకు గురైనా, ఎవరైనా మనపై దాడి చేసినా దిశ యాప్‌తో సమాచారం అందిస్తే పోలీసులు స్పందించి, చర్యలు తీసుకుంటారు.

హటకేశ్వరం, ఏయూ పీజీ విద్యార్థి



## కార్పొరేట్ హంగులతో

# ఏయూ ఇంజినీరింగ్ హాస్టల్



### హాస్టల్‌లో కార్పొరేట్ సౌకర్యాలు

శివాజీ పాలెంలో కొత్తగా నిర్మించిన ఇంజినీరింగ్ హాస్టల్‌లో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పిస్తున్నామని ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి ఒక బెడ్, ఫిక్స్‌డ్ అల్మరా, వాష్ రూమ్ ఏర్పాటు చేశారు. ఈ గదిలో చేరే విద్యార్థి చదువుకొనేందుకు వీలుగా ప్రశాంతమైన వాతావరణం ఏర్పాటు చేస్తున్నారు. 6 అంతస్తుల్లో 350 మంది విద్యార్థులకు ఈ సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ హాస్టల్ ప్రారంభమైతే విద్యార్థులకు పూర్తి స్థాయిలో వసతి లభిస్తోంది.



ఏయూ న్యూస్, మే : ఆంధ్ర విశ్వవిద్యాలయం శివాజీ పాలెంలో అన్ని హంగులతో కూడిన హాస్టల్ నిర్మించారు. ఈ హాస్టల్‌లో 6 అంతస్తుల్లో 350 మంది విద్యార్థులకు సరిపడా వసతి సౌకర్యం కల్పిస్తున్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు ఇటువంటి సౌకర్యాలు కల్పిస్తున్న ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి విద్యార్థి వర్గాలు కృతజ్ఞతలు చెబుతున్నాయి. అన్ని మౌలిక వసతులతో కూడిన ఈ హాస్టల్ త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఏయూ చీఫ్ ఇంజినీర్ శంకరరావు తెలిపారు.



### హాస్టల్ ఆవరణలోనే షాపింగ్ కాంప్లెక్స్

హాస్టల్ విద్యార్థులకు అవసరమైన చిన్న చిన్న వస్తువులకు బయటకు వెళ్లకుండా హాస్టల్ ఆవరణలోనే లభించే విధం గా మూడు షాపుల సముదాయం కూడా ఏర్పాటు చేశా రు. వీటిలో స్టేషనరీ, జెరాక్స్, స్నాక్స్ ఏర్పాటు చేయ నున్నారు. ఇప్పటికే హాస్టల్‌కు ఆనుకొని ఈ షాపులు నిర్మించారు. వీటిని హాస్టల్‌తో పాటు ప్రారంభిం చనున్నారు.



### ఆహ్లాద కరమైన వాతవారణం

హాస్టల్‌లో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఆరుబయట చదువుకొనేందుకు వీలుగా టెర్రస్ పైన విద్యుత్ సౌకర్యంతో పాటు బెంచీలు, టేబుల్ మాదిరిగా సిమెంట్‌తో ఏర్పాటు చేశారు. ఇక్కడ మంచి గాలితో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుంది. ఇటువంటి చోట చదువుకుంటే అది గుర్తుండి పరీక్షల్లో మంచి మార్కులు సాధించే అవకాశం ఉంటుంది.

### ఇంజినీరింగ్ హాస్టళ్ల నిరంతర పర్యవేక్షణ

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ అటానమస్‌లో 7 హాస్టళ్లు ఉన్నాయి. ఈ హాస్టళ్లలో ఏయూ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ ఆచార్య పి. శ్రీనివాసరావు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్య తీసుకుంటున్నారు. పరిశరాల పరిశుభ్రతకోసం ఈయన నిరంతరం కృషి చేస్తున్నారు. 7 ఇంజినీరింగ్ హాస్టళ్లకు ఒక చీఫ్ వార్డెన్, ఏడుగురు వార్డెన్లను నియమించారు. వీరు కూడా నిరంతర పర్యవేక్షణతో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. విద్యార్థులకు పలు సూచనలు చేస్తూ క్యాంపస్‌లో క్రమశిక్షణ కలిగి ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.



ప్రొఫెసర్ పి. శ్రీనివాసరావు,
ప్రిన్సిపాల్, ఏయూ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్

### 48వేల స్క్వేర్ ఫీట్స్‌తో ఆరు అంతస్తుల ఇంజినీరింగ్ వసతి గృహం పూర్తి

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం శివాజీ పాలెంలో 48వేల స్క్వేర్ ఫీట్స్‌తో 6 అంతస్తుల వసతి గృహం నిర్మాణం పూర్తైంది. ఈ వసతి గృహం నిర్మాణం పనులు శ్రీ సత్య కనస్ట్రక్షన్ ద్వారా నిర్మించారు. అదే విధంగా షాపింగ్ కాంప్లెక్స్ విజడం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో ఏర్పాటు చేశాం. ఈ హాస్టల్‌లో కార్పొరేట సౌకర్యాలు కల్పించారు. 350 మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు వసతి కల్పించే విధంగా ఈ భవనం నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. రూ.7.23 కోట్లతో 6 అంతస్తులు, మూడు షాపులు ఏర్పాటు చేశాం. ఈ హాస్టళ్లలో చేరిన విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో టెర్రస్‌పైన చదువుకొనేందుకు ఏర్పాట్లు, ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ఒక బెడ్ అల్మరాతో పాటు వాష్ రూమ్ ఏర్పాటు చేశాం. ఈ హాస్టల్‌లో పటిష్టమైన భద్రత కల్పించేందుకు సెక్యూరిటీ రూమ్ ఏర్పాటు చేశాం.



ఆచార్య శంకరరావు,
చీఫ్ ఇంజినీర్, ఆంధ్ర యూనివర్సిటీ

### అన్ని హాస్టళ్లను ఆధునీకరిస్తున్నాం

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ అటానమస్‌లో ఉన్న 7 వసతి గృహాళ్లు ఉన్నాయి. ప్రస్తుతం ఈ వసతి గృహాలలో ఆధునికీకరణ పనులు నిర్వహిస్తున్నాం. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కలిగే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. ఈ హాస్టళ్లను ఏడుగురు వార్డెన్లు పర్యవేక్షిస్తున్నారు. అదే విధంగా ఈ హాస్టళ్లలో 42 మంది పర్మినెంట్ ఉద్యోగులు, టైం స్కేల్ 40 మంది, 28 డేస్ స్టాప్ 40 మంది పనిచేస్తున్నారు. ప్రస్తుతం 1374 మంది విద్యార్థులు, 734 గదుల్లో వసతి పొందుతున్నారు. నూతనంగా నిర్మాణం చేసిన ఇంజినీరింగ్ హాస్టల్ 350 మంది విద్యార్థులకు వసతి కల్పించే విధంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చర్యలు తీసుకుంటున్నారు.



ప్రొఫెసర్ వై.అబ్బులు
చీఫ్ వార్డెన్, ఏయూ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్

# హాస్టల్స్‌లో మౌళిక వసతులు కల్పన వేగవంతం చేయండి



## పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్ధేశం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్, మే** : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశల హాస్టల్స్‌లో మౌళిక వసతుల కల్పన వేగవంతం చేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఏయూ ఇంజనీరింగ్ మహిళా హాస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులకు దిశానిర్ధేశం చేసారు. పూర్తిస్థాయిలో హాస్టల్స్‌లో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ప్రధానంగా వాష్‌రూమ్స్ ఆధునీకరణ, నీటి వసతి పెంపు చేయాలని సూచించారు. భవనాలపైకి వస్తున్న చెట్ల కొమ్మలు తొలగించాలని, ప్రూనింగ్ చేయాలని తెలిపారు. విద్యార్థుల గదుల్లో అవసరమైనచోట ఎలక్ట్రికల్ వర్క్స్ పూర్తిచేయాలన్నారు. వంటశాలను పరిశీలించి, అవసరమైనచోట స్టీల్ బెంచీలను సత్వరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు హాస్టల్‌కు వచ్చే సమయానికి మరమ్మత్తులు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులను సొంత పిల్లల్లా చూసుకోవాలని, వారి అవసరాలు ముందుగానే గుర్తించి తదనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో శారీరక వ్యాయామానికి ఉపయుక్తంగా క్రీడా సామగ్రి, సదుపాయాల కల్పన చేయాలన్నారు. హాస్టల్స్ పరిశీలనలో వీసీ వెంట ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, వార్డెన్లు ఆచార్య కె.దుర్గా రాణి, వై.అబ్బులు, డీన్‌లు ఆచార్య ఎన్.ఏ.డి పాల్, వజీర్ మహ్మద్, చీఫ్ ఇంజనీర్ శంకర రావు పాల్గొన్నారు.





# ఈ వారం డాక్టరేట్లు

## ఎలక్ట్రానిక్స్ తెలుగు విభాగంలో లోపింటి గిరీష్‌కుమార్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే** : ఆధ్రాయూనివర్సిటీలో తెలుగు విభాగంలో లోపింటి గిరీష్ కుమార్‌కు డాక్టరేట్ లభించింది. ఈయన ఆచార్య జర్రా అప్పారావు పర్యవేక్షణలో "మలితరం స్త్రీవాదం మల్లీశ్వరి కథలు అనే అంశంపై పరిశోధనలు జరిపినందుకు గాను గిరీష్‌కుమార్‌కు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

# లా కాలేజి హాస్టల్లో రెక్టార్ ఆకస్మిక తనిఖీ



**ఏయూ న్యూస్, మే** :ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల వసతి గృహం మెస్ ను ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత ఆకస్మికంగా సోమవారం సాయంత్రం తనిఖీ చేసారు. ఆహారం గా అందిస్తున్న వంట పదార్థాలను నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి ఆహార పదార్థాల నాణ్యతను అడిగి తెలుసుకున్నారు.

# శత వార్షికోత్సవ దిశగా ఏయూ



**ఏయూ న్యూస్, మే** : శత వార్షికోత్సవ దిశగా ఆంధ్రవిశ్వవిద్యాలయం అడుగు పెడుతున్న నేపథ్యంలో డాక్యుమెంటరీ ఫిల్మ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. డాక్యుమెంటరీ ఫిల్మ్ సంబందించి పోస్టర్ ను ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.విజి.డి. ప్రసాదరెడ్డి ఆయన ఛాంబర్‌లో సోమవారం ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో థియోటర్ ఆర్ట్స్ విభాగం అధిపతి సిడిసి డీన్ ఎన్. సత్యనారాయణ, ఆచార్య డి. సూర్యప్రకాశరావు, ఆచార్య ఎన్.ఏ.డి. పాల్, ఆచార్య జి. శ్రీనివాసరావు, బిసి టైమ్స్ ఉత్తరాంధ్ర ఇంచార్జి పితాని ప్రసాద్, సిఎస్ విజయ్, ఉప్పలపాటి కూర్మారావు, కే భవానీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గణిత శాస్త్ర విభాగంలో గొలగాం చిన్నారావుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే** : ఆధ్రాయూనివర్సిటీలో గణిత శాస్త్ర విభాగంలో గొలగాని చిన్నారావుకు పీహెచ్‌డీ లభించింది. ఇంజినీరింగ్ విభాగం లో ఆచార్య వి. బసవ కుమార్ పర్య వేక్షణలో ఈయన "పెరా మెట్రిక్ ఓవర్ రిలాక్షేషన్ ఇటరేటివ్ మెథడ్స్" అనే అంశంపై పరిశోధన చేశారు. దీనికి గాను ఈయనకు పీహెచ్‌డీ లభిందించి ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందనలు తెలిపారు.

## రసాయన శాస్త్ర విభాగంలో అనూరాధకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే(1-7)** : ఆధ్రా యూనివర్సిటీలో రసాయనశాస్త్ర విభాగంలో సీహెచ్. ఎస్. అనూ రాధకు డాక్టరేట్ లభించింది. డాక్టర్ వి.ఎస్. కృష్ణా కాలేజిలో రసాయన శాస్త్ర అధ్యాపకురాలిగా పనిచేస్తున్న అనూరాధ ఇంజినీరింగ్ కెమిస్ట్రీ విభాగంలో ఆచార్య బి. కిషోర్‌బాబు పర్యవేక్షణలో ఫైటోజినిక్ బైమెటారిక్ నాన్ మెటీరియల్స్ సింథసిస్ క్యారక్టరైజేషన్ ఫొటో కెటిలిటిక్ అండ్ బయోలాజికల్ అప్లికేషన్స్ అనే అంశంపై పరిశోధన చేశారు. బైమెటాలిక్ నాన్ కణాల యొక్క కాంతి ఉత్ప్రేరణ, సూక్ష్మజీవి నిరోధకత, కాన్సర్ నిరోధకతల గూర్చి ఈ పరిశోధానాంశంలో తెలియసేశారు. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అనూరాధకు పిహెచ్‌డీ ప్రొసీడింగ్ అందజేసి, అభినందించారు.

# కోనసీమకు అంబేద్కర్ పేరు పెట్టడం హర్షదాయకం



## ● ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం ● ఏయూ ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగుల సంఘం ప్రతినిధి ఆచార్య షారోన్‌రాజు

**ఏయూ న్యూస్, మే** : కోనసీమ జిల్లాకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తామంతా స్వాగతిస్తున్నామని ఏయూ ఎస్సీ, ఎస్టీ బిసి-సి ఉద్యోగుల సంఘం పూర్వ అద్యక్షుడు, ఏయూ విద్యా విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు అన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ మే 19న ఏయూ పరిపాలనా భవనం వద్ద నున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తాము హృదయపూర్వకంగా స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. కోనసీమ జిల్లాలలో పెద్దసంఖ్యలో అంబేద్కర్ వాదులు ఉన్నారని, వారందని ఆకాంక్షను నేడు గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేయడం గర్వకారణమన్నారు.

కోనసీమ జిల్లాకు అంబేద్కర్ పేరును పెట్టడం పట్ల రాష్ట్రంలోని అంబేద్కర్ వాదులంతా అమితమైన ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జి. శాంతారావు, జి.గోపాల కృష్ణ, వీరాస్వామి, పితాని ప్రసాద్, కృష్ణ, డాక్టర్ రాజ్ కుమార్, ఆనంద్, రమేష్, బాబ్జి, సునీల్, పవన్ పెద్దసంఖ్యలో వర్సిటీ ఉద్యోగులు, పరిశోధకులు పాల్గొన్నారు.



## ప్రజారోగ్యంపై ఏయూ ముద్ర

మొదటి పేజీ తరువాయి

వ్యాధి నివారణకు బాటలు వేస్తూ ఏయూ ప్రజారోగ్యంపై ప్రత్యేక ముద్ర వేస్తోంది.

ఇదీ ప్రోజెక్టు ఉద్దేశం

హెమోగ్లోబిన్ లోపం కారణంగా వచ్చే వ్యాధులపై అద్యయనానికి ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రిసెర్చ్(ఐసీఎంఆర్) నిర్ణయించింది. దేశవ్యాప్తంగా 6 సెంటర్ల ద్వారా ఈ ప్రోజెక్టు చేపట్టగా తెలుగు రాష్ట్రంలో ఈ బాధ్యతలను ప్రతిష్టాత్మక ఆంధ్రా యూనివర్సిటీకి అప్పగించింది. ఐసీఎంఆర్ సూచనలతో ఏయూలోని హ్యూమన్ జెనటిక్స్ విభాగం గత రెండేళ్లుగా ఈ ప్రోజెక్టుపై కృషి చేస్తోంది. ఇందులో భాగంగా నలుగురు సిబ్బంది పనిచేస్తున్నారు. సైంటిస్టుగా వర్మ వ్యవహరిస్తుండగా స్వప్న, రమణమ్మలు సైంటిస్టు అసిస్టెంట్లుగా, శ్రీవేద డాటా ఎంట్రీ ఆపరేటర్‌గా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నారు. ఎలక్ట్రో ఫోర్సెస్ యూనిట్ ద్వారా పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ సమస్యలున్నవారిని గుర్తిస్తున్నారు. ఈ పరీక్షల్లో సికిల్ సెల్ ఎనీమియా నిర్ధారణ ఐతే హిమోగ్లోబిన్ సమస్య ఉన్నట్లు, సికిల్ సెల్ ట్రైట్ నిర్ధారణ అయితే హిమోగ్లోబిన్ శాతం సాధారణ స్థాయిలో ఉన్నట్లు నిర్ధారిస్తున్నారు. ప్రస్తుతం ఏజెన్సీలోని అరకు, అనంతగిరి, మండలాల్లో టాస్క్ ఫోర్స్ ప్రోజెక్టుగా ఈ అధ్యయనంతో పాటు, హిమోగ్లోబిన్ వ్యాధిగ్రస్తుల గుర్తింపు శర వేగంగా జరుగుతున్నాయి.

### ప్రమాది కారిగా సికిల్ సెల్ ఎనీమియా

ఈ ఎలక్ట్రో ఫ్రోర్సెస్ యూనిట్ ద్వారా నిర్వహిస్తున్న పరీక్షల్లో సికిల్ సెల్ ఎనీమియా పెద్ద ఎత్తున్న బయట పడుతున్నాయి. చాలా మంది గిరిజనుల్లో ఈ వ్యాధిపై అవగాహన లేకపోవడం కారణంగా తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. కేవలం మన్యం ప్రజలు సీజనల్‌గా వచ్చే వ్యాదులకే చికిత్స పొందుతున్నారు. ఆ ప్రాంతాల్లో ఉన్న ఆరోగ్య కేంద్రాలు సైతం ఆయా వ్యాదులకే చికిత్సనందిస్తున్నాయి. ఐతే సికిల్ సెల్ ఎనీమియా గిరిజనుల్లో వచ్చే అనేక వ్యాదులకు మూల కారణంగా నిలుస్తోంది. హిమోగ్లోబిన్ లోపం కారణంగా వస్తున్న ఈ వ్యాది జాండీస్, జాయింట్ పెయిన్స్, పొట్ట ఉబ్బడం, దద్దుర్లు వంటి వ్యాదులకు ప్రధాన కారణంగా నిలుస్తుంది. ఐతే సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన లేకపోవడంతో అక్కడి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు కేవలం ఆయా సమస్యలకే మందులు అందజేస్తున్నాయి. దీంతో ఈ వ్యాదులకు కేంద్ర బిందువుగా ఉన్న సికిల్ సెల్ ఎనీమియా నివారణ జరగడం లేదు. ఏయూ హ్యూమన్ జెనటిక్ విభాగం గత కొన్నేళ్లుగా ఏజెన్సీలోని అరకు, అనంతగిరి మండలాల్లోని గిన్నెల, మడగడ, లుంగపర్తి వంటి పలు గ్రామాల్లో సికిల్ సెల్ ఎనీమియా గుర్తించేందుకు అధ్యయనం చేస్తోంది. ఇందులో భాగంగా ఆయా ప్రాంతంలోని పీహెచ్‌సీల్లో వ్యాదుల భారిన పడుతున్న వారి డాటా సేకరించి, వారిలో ఎంతమందికి హిమోగ్లోబిన్ లోపం కారణంగా వచ్చే సికిల్ సెల్ ఎనీమియా ఉంది అనే విషయాన్ని ఈ విభాగం గుర్తిస్తుంది. ఇలా 180 గ్రామాల్లో 5వేల మందిని పరీక్షించగా వంద మంది వరకూ సికిల్ సెల్ ఎనీమియా వ్యాదిగ్రస్తులు ఉన్నట్లు గుర్తించారు.

### నివారణ చర్యలపై కేంద్రానికి నివేదిస్తాం

సికిల్ సెల్ ఎనీమియా ప్రభావం మన్యంలో చాలా తీవ్ర స్థాయిలో ఉంది. ఐసీఎంఆర్ ప్రతిపాదన మేరకు మేం కేవలం కొన్ని మండలాల్లో మాత్రమే అధ్యయనం చేశాం. ఇందులో అనేక ఆసక్తి కరమైన విషయాలను గుర్తించాం. మన్యంలోని చాలామందిలో సీజనల్‌గా వస్తున్న వ్యాదులకు సికిల్ సెల్ ఎనీమియా ప్రధాన కారణంగా ఉంది. ఈ వ్యాది కారణంగానే అక్కడి వారు తరచూ అనారోగ్యం పాలవుతున్నారు. ఐనప్పటికీ అక్కడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సాధారణ వ్యాదులుగా గుర్తించి, జ్వరం, జాండీస్, జాయింట్ పెయిన్స్ వంటి వాటికి మాత్రమే మందులు ఇస్తున్నారు. దీంతో సికిల్ సెల్ ఎనీమియా నివారణకు ఎలాంటి చికిత్స అందడం లేదు. ఈ వ్యాది బయట పడిన వారికి సుగర్, బీసీ మాదిరిగానే ప్రతి రోజు ఖచ్చితంగా హైడ్రోక్సీ యూరియా అనే టాబ్లెట్‌ను వాడాల్సి ఉంటుంది. ప్రస్తుతం మా పరిశోధనలలో ఈ వ్యాదిని గుర్తించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఈ హైడ్రోక్సీ యూరియా టాబ్లెట్లను ఏయూ తరపున ఉచితంగా అందజేస్తున్నాం. ఐతే ఈ సికిల్ సెల్ ఎనీమియా నివారణకు ఏజెన్సీ ప్రాంతమంతా ఈ టాబ్లెట్‌ను అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉంది.



ప్రస్తుతం మా అధ్యయనం పూర్తి కావచ్చిన నేపథ్యంలో మరిన్ని ప్రాంతాల్లో ఈ అధ్యయనం జరగాల్సిన ఆవశ్యకతను, అన్ని పీహెచ్‌సీల్లో హైడ్రోక్సీ యూరియా టాబ్లెట్లు అందుబాటులో ఉంచాల్సిన అవసరాన్ని ఐసీఎంఆర్‌కి త్వరలనే నివేదిక రూపంలో అందజేయడం జరుగుతుంది.

– ఆచార్య సుధాకర్, హ్యూమన్ జెనటిక్స్ విభాగాధిపతి, ఏయూ

## ఏయూతో టాలెంట్ ఎడ్జ్ ఎంఓయూ

మొదటి పేజీ తరువాయి

ఉన్నత విద్యను పొందాలని ఆకాంక్షించే వారికి ప్రత్యక్షంగా తరగతులకు హాజరు కాలేని వారికి ఇటువంటి ఆన్‌లైన్ కోర్స్ ఉపయుక్తంగా నిలుస్తున్నాయ న్నారు. కార్యక్రమంలో దూరవిద్య కేంద్రం సంచాలకులు ఆచార్య కె. విశ్వేశ్వరరావు అకడమిక్ డీన్ ఆచార్య ఎన్. కిషోర్‌బాబు, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె. రమాసుధ, టాలెంట్ ఎడ్జ్ సంస్థ ప్రతినిధి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 31 వరకూ డిగ్రీ కళాశాలలకు

మొదటి పేజీ తరువాయి

ఫార్మసీ, న్యాయ కళాశాలు సిద్ధమయ్యాయన్నారు. అకడ మిక్ క్యాలెండర్ పటిష్టంగా నిర్వహణ, సకాలంలో పరీక్షలు నిర్వహించడం, ఫలితాలు అందించడం ఎంతో అవసర మన్నారు. ఇప్పటికే ఏయూ పరిధిలో డిగ్రీ పరీక్షలు ముగిసాయన్నారు, సకా లంలో పరీక్షలు నిర్వహిస్తే విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు పెరుగు తున్నాయన్నారు. సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్, సీడీసీ డీన్ ఆచార్య ఎన్. సత్యనారాయణ, అకడమిక్ డీన్ ఆచా ర్య ఎన్.కిషోర్ బాబు, పరీక్షల విభాగం డీన్ డి.వి.ఆర్ మూర్తి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.వి సుధాకర్ రెడ్డి, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఏయూను సందర్శించిన నావికాదళ వైద్య అధికారుల

మొదటి పేజీ తరువాయి

సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంయుక్తంగా విద్యా సంబంధ కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. విశ్వవిద్యాలయం విద్యార్థులకు ఉపయుక్తంగా దంత సంబంధ ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహణ, అతిథి ఉపన్యాసాల నిర్వహణకు సుముఖత వ్యక్తం చేశారు. అదే విధంగా నావికాదళ ఉద్యోగులకు, వారి భార్యలకు ఉపయుక్తగా ఆన్‌లైన్ కోర్సులను నిర్వహించాలని కోరారు. నేవల్ వైఫ్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌తో సమన్వయం చేస్తూ మహిళలకు ఉపయుక్తమైన యూజీ, పీజీ కోర్సులను అందించాలని ప్రతిపాదన చేసారు. వీటికి వీసీ ప్రసాద రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఏయూ దూరవిద్య కేంద్రం సంచాలకులతో చర్చించి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామ న్నారు. అనంతరం ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌తో వీరు భేటీ అయ్యారు. కార్యక్రమంలో ఏయూ డిఫెన్స్ కార్యక్రమాల సమన్వయకర్త ఉజ్వల్ కుమార్ ఘటక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వరుణ్ రాణా తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక వారధులుగా యువత నిలవాలి

మొదటి పేజీ తరువాయి

అభినం దించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విభిన్న సంస్కృతులపై అవగా హన, సమైక్య భావన పెంపొందించడానికి ఇటువంటి శిబిరాలు ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్ సంస్కృ తిని పంజాబ్ రాష్ట్ర విద్యార్థులకు పరిచ యం చేయాలన్నారు. విద్యార్థులు రాష్ట్ర సాంస్కృతిక వారధులుగా నిలవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ మాట్లాడుతూ ఏయూ నుంచి 4గురు, అనుబంధ కళాశాలకు చెందిన 6గురు విద్యార్థులు, ప్రోగ్రాం అధికారి ఈ శిబిరంలో పాలొంటా రన్నారు. ఏక్‌భా రత్ శ్రేష్ఠ భారత్‌లో ఆంధ్రప్రదేశ్‌కు పెయిరింగ్ స్టేట్‌గా పంజాబ్ నిలుస్తుందన్నారు. కార్యక్రమం లో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ డాక్టర్ వి.ఎస్ క్రిష్ణ డిగ్రీ కళాశాల ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి.ఉపమ మహేశ్వర రావు పాల్గొన్నారు.

# ఏయూ భద్రతకు మరింత కట్టుదిట్టం





● వర్సిటీ మొత్తం ఖాళీస్థలాల అభివృద్ధికి ప్రణాళిక
● ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక రక్షణ చర్యలు
● లవ్ అండ్ కేర్ స్వచ్ఛంద సంస్థ అధినేత డాక్టర్ ఏసుపాదం సహకారం

**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రా యూనివర్సిటీలో భద్రతా పరంగా పలు ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నారు. వర్సిటీలోని ఇంజినీరింగ్ క్యాంపస్‌లో ఉన్న మొత్తం ఖాళీ స్థలాలను లవ్ కేర్ మినిస్ట్రీస్ అధి నేత డాక్టర్ ఏసుపాదం సహకారంతో అభివృద్ధి చేసేందుకు శ్రీకారం చుట్టారు. ఈ స్థలం ఇంతకు ముందు డంపింగ్ యార్డును తలపించే విధ గా ఉండేది. ఎక్కడికక్కడ పిచ్చిమొ క్కలు, ముళ్ల పొదలు పెరిగిపోయి ఉన్నాయి. అలాగే వర్షం పడితే దుర్గంధం వెదజల్లుతూంది. అదే విధంగా తరచూ పాములు వస్తూ ఉండేవి. ఇక్కడ మూడు ఇంజినీరింగ్ హాస్టల్లు ఉన్నందున విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొనేవారు. ఈ డంపింగ్ యార్డును శుభ్రం చేసేందుకు ఇంజి నీరింగ్ కళాశాల చీఫ్ వార్డెన్ వై. అబ్బులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు లవ్ ఒడ్ కేర్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డాక్టర్ ఏసుపాదంతో సంప్రదించి, విష యాన్ని వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి దృష్టికి తీసు కు వచ్చారు. వీసీ ఆమోదించడంతో తుప్పలు తొలగించే పనులకు శ్రీకారం చుట్టారు. ఈ నెల 20నుండి పొక్లెయినర్, జేసీబీ వంటి భారీ యంత్రాలతో అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ ప్రాంతాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దేందుకు చర్యలు చేపట్టనున్నారు.










# హానరరీ ప్రొఫెసర్ల నియామకంతో వర్సిటీకి మేలు



ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పదవీ విరమణ చేసిన ప్రొఫెసర్లకు మరళా డిపార్ట్‌మెంట్‌లో హానరరీ ప్రొఫెసర్లుగా నియామకం చేయాలన్న ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి నిర్ణయం హర్షనీయమని సీనియర్ ప్రొఫెసర్ పి. విశ్వనాథం అన్నారు. హానరరీ ప్రొఫెసర్లకు ఎటువంటి జీతం యూనివర్సిటీ చెల్లించదని, కేవలం వర్సిటీ ర్యాంకింగ్ కోసం, న్యాక్ ర్యాంకింగ్ కోసం వైస్ ఛాన్సలర్ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గత 15 సంవత్సరాల నుండి ప్రభుత్వం ఆచార్యుల పోస్టులు భర్తీ చేయలేదని, దీని వలన విభాగంలో ఆచార్యుల సంఖ్య రాను రాను తగ్గిపోతుందని పేర్కొన్నారు. ఏయూ, కామర్స్ విభాగంలో రెండు కోర్సులకు గాను 47 మంది ఆచార్యులు ఉండేవారని, ప్రస్తుతం 7 ఎంబీఏ కోర్సులకు గాను కేవలం 7గురు ఆచార్యులు మాత్రమే ఉన్నారని తెలిపారు. సీనియర్ ఆచార్యులకు హానరనీ ప్రొఫెసర్లుగా నియామకం వలన యూనివర్సిటీకి ఎటువంటి నిధులు ఖర్చువవని, విభాగంలో విద్యార్థులు సీనియర్ ప్రొఫెసర్ పాఠాలు చెప్పడంతో పాటు, పరిశోధనకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని తెలిపారు. సీనిరయర్ ప్రొఫెసర్‌లు ఉంటే ఐసీఎస్ఎస్ఆర్ ఫండ్ వస్తుందని, అలాగే 70 మంది కామర్స్ విభాగంలో విదేశీ విద్యార్థులు పరిశోధనలు చేస్తున్నారని వీరంతా వర్సిటీకి 5వేల డాలర్లు ఫీజుల రూపంలో చెల్లిస్తారని తెలిపారు. సీనియర్ ఆచార్యులు ఉండడం వలన నాక్ ర్యాంకింగ్‌ను కాపాడేందుకు ఎంతగానో ఉపయోగ పడుతుందని, 2013లో నాక్ అధికారులు విజిట్ చేయనున్నారని తెలిపారు. సీనియర్ ఆచార్యులు వర్సిటీపై గౌరవం కొద్దీ, 30 సంవత్సరాలు యూనివర్సిటీలో పనిచేసినందువలన ఉచితంగా సేవ చేస్తున్నామన్నారు. ప్రస్తుతం తరగతుల బోధన ఎంతో చక్కగా జరుగుతుందన్నారు. యు.జి.సి ఫైనాన్షియల్ ర్యాంకింగ్ 12బి ని కాపాడుకోవాలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఈసీ అనుమతితోనే నియామకాలు

ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి హానరరీ ప్రొఫెసర్ల నియామకం విషయంలో సొంతంగా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని, క్రమశిక్షణతో కూడిన విద్య భోదించే వారికే మరళా అవకాశం కల్పిస్తున్నారని, హర్షం వ్యక్తం చేశారు. అలాగే విభాగం కళాశాల ప్రిన్సిపాల్ విభాగం హెడ్ ప్రతిపాదనలు చేస్తేనే మరళా ఆచార్యునిగా నియామకం చేస్తున్నారన్నారు.

### ఎంబీఏలో 7 కోర్సులు
### 1200 మంది విద్యార్థులు 7గురు ఆచార్యులు

ఆంధ్రవిశ్వ విద్యాలయం కామర్స్ మేనేజిమెంట్‌లో పలు కోర్సులు నిర్వహించడం జరుగుతుందని, ఆచార్య విశ్వనాథన్ తెలిపారు. ఎంకాం రెగ్యులర్ కోర్సు, ఎంబీఏ రెగ్యులర్ కోర్సు, ఎంబీఏ సెల్ఫ్ ఫైనాన్స్, ఎంబీఏ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీస్, ఎంబీఏ రిటైల్ మేనేజిమెంట్ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు నిర్వహిస్తున్నారని క్వాలిఫైడ్ ఐసీఈటీ ద్వారా అడ్మిషన్లు లభిస్తున్నాయన్నారు. త్వరలో బిజినెస్ ఎనలటిక్స్ ఎంబీఏ కోర్సుకు శ్రీకారం చుడుతున్నారని ఈ కోర్సు బోధనలకు సీనియర్ ప్రొఫెసర్లు చాలా అవసరం ఉంటుందన్నారు. మేమంతా వివిధ కళాశాలలకు వెళితే రు.50వేల నుండి రూ.70వేల వరకూ జీతం వస్తుందని, వీసీ సూచనలతో ఆయన మీద ఉన్న గౌరవంతో, ఏయూ మీద ఉన్న అభిమానంతో మేమంతా పనిచేస్తున్నామని ఆచార్య పి.విశ్వనాథం తెలిపారు.

### పరిశోధనలకు సీనియర్ ప్రొఫెసర్లు చాలా అవసరం

ఆంధ్ర విశ్వవిద్లాయం లో పరిశోధన బాగా జరగాలంటే సీనియర్ ప్రొఫెసర్లు చాలా అవసరమని ఆచార్య రవీంద్రబాబు అన్నారు.



పరిశోధకులకు పబ్లికేషన్ ఎంతో అవసరమని, అలాగే పరిశోధకులను గైడ్ చేయ డానికి ఎంతో ఉపయోగక రంగా ఉంటుందన్నారు. యూనివర్సిటీలో తాము పూర్తిగా సర్వీస్ చేసి, మరళా వైస్ ఛార్నలర్ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదర్ రెడ్డి తమను హానరరీ ప్రొఫెసర్లుగా నియమించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. తాము ఉచితంగా పాఠాలు చెప్పడం వరకే నని, వర్సిటీ ఎటువంటి జీతం ఇవ్వదని పేర్నొన్నారు. మాకు ఆచార్యులుగా నియమించినప్పటికీ వర్సిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ నిర్ణయం మేరకే వీసీ మమ్మల్ని నియామకం చేస్తున్నారన్నారు. కేవలం 2023లో నాక్ టీవమ్ రానుందని, సీనియర్ ఆచార్యులు ఎంతో అవసం ˇమని పేర్కొన్నాఆరు. అలాగే యూనివర్సిటీకి ర్యాంకింగ్ కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు.

ఆచార్య జి.వి.రవీంద్రబాబు,
సీనియర్ ప్రొఫెసర్, మేథమెటిక్స్ విభాగం

### వీసీ నిర్ణయం హర్షనీయం

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కామర్స్ మేనేజిమెంట్‌లో 1200 మంది విద్యార్థులకు పాఠాలు బోధించాల్సి ఉందని, సీనియర్ ఆచార్యులను మరళా నియామకం చేయడం హర్షనీయమన్నారు.



యూనివర్సిటీ ర్యాంకింగ్‌తో ఉఆటు, నాక్ గ్రేడింగ్‌కు ఈ నియామకాలు ఎంతో ఉపయోగమని పేర్కొన్నారు. అనుభవం కలిగిన ఆచార్యులు ఉంటే విద్యా ప్రమాణాలు మరింత మెరుగు పడతాయని పేర్కొన్నారు.

ప్రొఫెసర్ పి. వెంకటేశ్వర్లు,
కామర్స్ విభాగం

### సీనియర్ ఆచార్యులు వినియోగించుకోవడం హర్షనీయం

ఆంధ్ర విశ్వవిద్యాలయం వివిధ కళాశాలల్లో ఆచార్యుల నియామకం కొన్ని సంవత్సరాలుగ జరగడం లేదు. ఈ నేపథ్యంలో సీనియర్ ఆచార్యులు పాఠాలు చెప్పేందుకు నియామకం చేయడం హర్షణీయమని అన్నారు. ముందుగా ప్రిన్సిపాల్, హెడ్ ప్రతిపాదించిన తరువాత ఈసీ కమిటీలో నిర్ణయం తీసుకుంటున్నారని తెలిపారు. వీరిని తీసుకోవడం వలన యూనివర్సిటీకి ఎటు వంటి ఆర్థిక భారం కాదని, పైగా నాక్ ర్యాంకింగ్‌తో పాటు మంచి గ్రేడింగ్ వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.



డాక్టర్ పేటేటి ప్రేమానందం,
అసోసియేట్ ప్రొఫెసర్

# నీటివనరులను సంరక్షించుకోవాలి

- స్వచ్ఛభారత్‌లో భాగం కావాలి
- తడిచెత్త పొడిచెత్తలను వేరుచేయాలి
- అవగాహన కల్పించిన
- ఏయూ జాతీయ సేవా పథకం విద్యార్థులు




నీటి వనరులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఏయూ జాతీయ సేవా పథకం విద్యార్థులు నినదించారు. శుక్రవారం ఏయూ ఐఏఎస్ఇ కి చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ర్యాలీగా పరిపాలనా భవనం వరకు వచ్చారు. నీటి సంరక్షణ, జలశక్తి అభియాన్, స్వచ్ఛ భారత్, స్వచ్ఛ సర్వేక్షన్ ప్రాధాన్యతలను వివరిస్తూ, ప్లకార్డులతో ర్యాలీ జరిపారు. అనంతరం ఏయూ పరిపాలనా భవనం ఎదురుగా ఉన్న మహాత్మగాంధీ విగ్రహం వద్ద వీధినాటికను ప్రదర్శించారు. పొడిచెత్త, తడిచెత్త వేరుచేసి అందించాలనే సందేశాన్ని వీధినాటిక రూపంలో ప్రదర్శించారు. విద్యావంతులైన నగర ప్రజలు సైతం వ్యర్థాల నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పరిసరాలను, దేశాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రారంభించిన స్వచ్ఛభారత్ కార్యక్ర ˇమాన్ని పూర్తిస్థాయిలో సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు.

నీటి సంరక్షణ బాధ్యతను చాటిచెప్పే విధంగా నినాదాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్, ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ, డాక్టర్ నాగరాజ కుమారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రసన్న, ఐఏఎస్ఇ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫైర్ అండ్ సేఫ్టీతో సిబ్బంది భద్రత, ఆస్తి సంరక్షణ

### శిక్షణ ద్వారా భవనాల్లో భద్రతా ప్రమాణాలు మెరుగు
### ఏయూ సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీ విద్యార్థుల మాక్ డ్రిల్



ఏయూ న్యూస్, మే : ఆంధ్ర విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీ విద్యార్థులు ఫైర్ సేఫ్టీ ప్రాక్టికల్స్‌లో పాల్గొన్నారు. ఆర్మీ, నేవీకి చెందిన ఉద్యోగులు ఫైర్ అండ్ సేఫ్టీ విభాగంలో శిక్షణ పొందుతున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు అగ్నిప్రమాదాల నివారణా ప్రయోగాల్లో పాల్గొన్నారు. ఆస్తి సంరక్షించడానికి ప్రతి నిర్మాణంలో అగ్ని భద్రత కీలకం ఫైర్ అండ్ సేఫ్టీ శిక్షణలో భద్రతా వ్యవస్థలను పరిష్కరించి, భద్రతా విధానాలను అభివృద్ధి చేయడం శిక్షణలో భాగం. ఈ శిక్షణలో అపాయం జరిగినప్పుడు ఫైర్ సేఫ్టీ ట్రైనింగ్ కోర్సు చేసిన వారు మాత్రమే పూర్తి స్థాయిలో అవసరమైన నైపుణ్యాలు ప్రదర్శించగలరు. ఈ శిక్షణ పొందిన వారికి అనేక హోదాల్లో అవాకాశాలు లభిస్తున్నాయి.

# ఎనీమియా రహిత మన్యమే ప్రభుత్వ లక్ష్యం

## ఏయూ జెనెటిక్స్ విభాగానికి రూ.కోటి ప్రాజెక్టు : వ్యాధి నిరోధక పరీక్షల శిబిరం ప్రారంభించిన హ్యూమన్ జెనెటిక్ విభాగం










ఏయూ న్యూస్, మే: విశాఖ ఏజెన్సీలో సికిల్‌సెల్ ఏనీమియాను పూర్తిగా తరిమికొట్టే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోం దని అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఏయూ బిభాగం సికిల్‌సెల్ ఏనీమి యా నియంత్రణ, వైద్య కార్యక్రమాలు, వ్యాధి నిర్ధారక పరీక్షల శిక్షణా శిబిరాన్ని అరకులోయ ప్రాంతీయ ఆస్పత్రిలో మే 10న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఎమ్మెల్యే ఫాల్గుణ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి సికిల్ సెల్ ఎనీమియా బాధితులకు నెలకు రూ. 10వేలు పింఛన్ సౌకర్యాన్ని అమలు చేస్తూ వారి జీవన ప్రమా ణాలను మెరుగు పరిచారన్నారు. ఏజెన్సీలో సికిల్‌సెల్ ఎనీమియా మహమ్మారిని రానున్న రోజుల్లో సమూలంగా తరిమికొట్టే లక్ష్యంతో వైద్య బృందాలు పనిచేయాలని కోరారు.




### ఆదర్శ సీఎం జగన్ ఎన్‌టీఆర్‌హెల్త్ యూనివర్సిటీ వీసీ శ్యామ్ ప్రసాద్

సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి జగన్ మోహన్‌రెడ్డి వైద్య రంగాన్ని పటిష్టం చేసి, దేశంలోనే ఆదర్శ సీఎంగా నిలిచారని ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ శ్యామ్‌ప్రసాద్ అన్నారు. వైద్య రంగం పటిష్టతకు ఇప్పటికే రూ.20వేల కోట్లు వెచ్చించారని వీసీ పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 16 మెడికల్ కళాశాలలను మంజూరు చేశారన్నారు.

### గిరిజనుల శాశ్వత ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

గిరిజన ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు, ఇతర ఆనారోగ్య పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్న గిరిజనులకు శాశ్వత ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా సీఎం జగన్ పనిచేస్తున్నారని ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నర్సింగరావు అన్నారు. సికిల్‌సెల్ ఎనీమియా నిర్ధారణ, వైద్య ఆరోగ్య కార్య క్రమాలకు ఇండి యన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ చర్యలు తీసుకోవడం వల్ల గిరిజనులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. సికిల్ సెల్ ఎనీమియాకు చేపడుతున్న స్క్రీనింగ్ టెస్టల పై వైద్య బృందాలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సుధాకర్, వైఎస్‌ఆర్‌సీపీ విద్యార్థి విభాగం అరకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు తెడబారికి సురేష్ కుమార్, మాడగడ, గన్నెల పీహెచ్‌సీ వైద్యులు వినీల, సుసాన్ ఎంజిల్, అరకు పార్లమెంట్ ఎస్‌టీ సెల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కమ్మిడి అశోక్, దురియా ఆనంద్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు కొర్రగాసి, జెడ్‌పటీసీ అభ్యర్థి రోషిణి పాల్గొన్నారు.





Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422